నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హయత్‌నగర్, మార్చి 29 : హయత్‌నగర్‌లోని విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలో జరుగుతున్న విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 7 గంటల నుంచి 7.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు హయత్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మదర్ డెయిరీ ఎస్ఎస్ నుంచి వెలువడే 11కేవీ, విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలోని విజయనగర్ కాలనీ, ప్రగతినగర్, బృందావన్ కాలనీ, వీరభద్రనగర్, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపార. వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 29: ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి గెలిపించినట్లే మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మన్సూరాబాద్, మహవీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మార్నింగ్ వాక్ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌తో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా షెడ్డును విశాలంగా మార్చాలని ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోరిన మేరకు త్వరలో అదనపు యోగా షెడ్డుతో పాటు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో కొన్ని చెరువులను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. మురుగునీటిని శుద్ధి చేసేందుకు నిర్మిస్తున్న ఎస్‌టీపీ ప్లాంట్ల పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఆనంద్‌నగర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మింపజేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతానన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో నిర్మాణం చేపట్టేందుకు ఒత్తిడి తీసుకువస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

టీ తాగుతూ సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని.. రాబోయే రోజుల్లో తప్పకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. తనను మల్కాజిగిరి పార్లమెంటు నుంచి గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను బలపర్చాలని కోరారు.

ఇంద్రప్రస్తకాలనీలో సమావేశం...

నాగోల్ డివిజన్ శ్రీఇంద్రప్రస్తకాలనీలోని మాతృభూమి ఉత్సవ సమితి, సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో 23 కాలనీలకు చెందిన ప్రజల చేత నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కాలనీ వాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఆనంద్‌నగర్ నుంచి ఫతుల్లాగూడకు వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పు చేయాలని, వీధి దీపాలు, తాగునీటి పైపులైన్ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. తాగునీటి పైపులైన్ వ్యవస్థతో పాటు యూజీడీ కోసం జలమండలి ఎండీని ఇప్పటికే కలవడం జరిగిందని ఎమ్మెల్యే కాలనీలవాసులకు తెలియజేశారు. కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, ప్రశాంత్ గౌడ్, చిరంజీవి, జక్కిడి మల్లారెడ్డి, పోచబోయిన జగదీశ్‌యాదవ్, సతీశ్‌యాదవ్, ప్రమీల, భాస్కర్‌యాదవ్, సిద్ధగోని జగదీశ్‌గౌడ్, విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మన్సూరాబాద్, మార్చి 29: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారా స్టేట్స్‌కాలనీలో శుక్రవారం మన్సూరాబాద్ వాసవి క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు. మన్సూరాబాద్ వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులను ముఖ్య అతిథిగా హాజరైన వీఎన్ గోల్డెన్ కేసీజీఎస్ గజ్జల రామకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు.వాసవి క్లబ్ అధ్యక్షుడిగా మొరిశెట్టి సంతోష్‌కుమార్, కార్యదర్శి బూరెల్ల భాస్కర్, కోశాధికారిగా సరాబు అంజిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. సుమారు 600 మంది వైశ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం స్వచ్ఛ భారత్ కన్వీనర్ గంగదాసు కృష్ణారెడ్డి, గవర్నర్ వీఎన్ గోల్డెన్ కేసీజీఎఫ్ సూరిశెట్టి నర్సింహగుప్త, నాంపల్లి రమణ, ఆలంపల్లి వెంకటరమణ, చెన్నూరి అనిల్, వెంపటి గోపి, లాబిశెట్టి లింగమయ్య, బండారు అశోక్, ఎల్వీ కుమారు, చింతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులతో ఐక్యత పెరుగుతుంది

సైదాబాద్, మార్చి 29 : మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సైదాబాద్ ఏలైట్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హైదరాబాద్ మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రంజాన్ మాసంలో ప్రజలందరూ ఐక్యంగా ఇఫ్తార్ విందుల్లో పాల్గొనటం ద్వారా ఐక్యత పెరుగుతుందన్నారు. రంజాన్ మాసంలో ఎంతో ప్రవితంగా తమ ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్న మస్లిం ప్రజలు ఇఫ్తార్ విందుల్లో ఇతర మతాలకు ప్రజలతో కలిసి జరుపుకోవటంతో భిన్నతత్వంలో ఏకత్వాన్ని పెంచుతుందన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోవటంతో ఎంతో సంతోషం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ముస్లిం పెద్దలు, మజ్లిస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే బలాల

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

చంపాపేట, మార్చి29: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పార్టీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు బైగళ్ల రవీందర్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఫలు కాలనీలలో, బస్తీలలోని పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడుతూ మాట్లాడారు. తెలంగాణలో టీడీపీని విస్తరింపజేసేందుకు పార్టీ అధినేత మార్గదర్శకాలను చూయిస్తే తాము శక్తివంచన లేకుండా ముందుకు సాగుతూ పార్టీ విస్తరణ కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఆరె కృష్ణ, ఉన్నం వేణుబాబుచౌదరి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఆనంద్‌నాయుడు, వెంకటేశ్, రంగమ్మ, లలిత, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి మెడలోని చైన్ స్నాచింగ్

సైదాబాద్, మార్చి 29 : వృద్ధుడి మెడలోని రెండు తులాల బంగారు గొలుసును ఆటోలో వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని వెళ్లారు. వృద్ధుడు కేకలు వేయటంతో స్థానికులు గమనించి ఒక వ్యక్తి వెంబడించి పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం సాయంత్రం సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...మాదన్నపేటకు చెందిన ప్రకాశ్ వెల్డింగ్ వ్యాపారి. శుక్రవారం సాయంత్రం సైదాబాద్ శంకేశ్వరబజార్ ఇండియన్ పెట్రోల్ పంప్ వద్ద కారు దిగుతుండగా ఆటోలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు వృద్ధుడి వద్దకు వచ్చి భయభ్రాంతులకు గురిచేసి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయా వృద్ధుడు వారిని పట్టుకొనే ప్రయత్నంలో కింద పడటంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఒక వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించగా, మరో వ్యక్తి పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు డీఐ కొండల్ రెడ్డి విచారణ జరుపుతున్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

మలక్‌పేట, మార్చి 29: పరుల పాపాలను కడిగివేసేందుకు యేసుప్రభు శిలువనెక్కిన రోజు శుభ శుక్రవారమని, ఇది క్రైస్తవ సమాజానికి ఎంతో శుభ దినమని బేతనీయ బాప్టిస్ట్ చర్చి సంఘకాపరి, పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు అన్నారు. ఏసుప్రభు తన రక్తాన్ని చిందించి పాపాలనుంచి విముక్తి కల్పించారని అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం మూసారాంబాగ్ కృష్ణ తులసీనగర్‌లోని బేతనీయ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభు శిలువపై పలికిన ఏడుమాటలను ఏడుగురు పాస్టర్లు రెవరెండ్ దేవేంద్రప్ప వీరపురం, తేజస్వీ ప్రసాద్‌రెడ్డి ప్రోగు, సునీతభాను, రెవరెండ్ సైలస్ రెజినాల్డ్ బైరపోగు, జాన్ మోజెస్ కోడూరు, సుధీర్‌కుమార్ బండారు, రెవరెండ్ రమేశ్‌బాబు భక్తులకు వివరించారు. పాస్టర్లు రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు, రెవరెండ్ సైలస్ రెజినాల్డ్ బైరపోగు, షీలాడోరతి బైరపోగు, రెవరెండ్ దేవేంద్రప్ప వీరపురం, రెవరెండ్ రమేశ్‌బాబు, వినోద్‌కుమార్ డేగపోగు, సుధీర్‌కుమార్, ప్రియాంక, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న షకీనా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇషాకర్ చింతల

బిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో ..

పరుల క్షేమాన్ని కోరుతూ కలువరి శిలువపై ఏసుప్రభు తన రక్తాన్ని చిందించిన శుభ శుక్రవారం క్రైస్తవులకు పండుగ దినమని దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ బోడ సాలోమాన్ అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ బోడ సాలోమాన్, జూనియర్ పాస్టర్ రెవరెండ్ శాంత్‌కుమార్, చర్చికమిటీ అధ్యక్షుడు ఇజ్రాయేల్, కార్యదర్శి సంగీత్‌రావు, ఉపాధ్యక్షుడు బాబురావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో ..

మూసారాంబాగ్‌లోని లక్ష్మీనగర్ కాలనీలోని క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలకు పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు పాస్టర్ ప్రభుచరణ్ శాంతి సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ ఇమ్మాన్యూయేల్ పాల్గొన్నారు.

షకీనా ఫెలోషిప్ చర్చిలో..

హయత్‌నగర్, మార్చి 29 : షకీనా ఫెలోషిప్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించినట్లు షకీనా ఫెలోషిప్ చర్చి పాస్టర్ డాక్టర్ ఇషాకర్ చింతల తెలిపారు. హయత్‌నగర్, మునగనూరులోని షకీనా ఫెలోషిప్ చర్చిల్లో జరిగిన గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇషాకర్ చింతల మాట్లాడుతూ 30 ఏళ్లుగా దివ్యాంగులకు, క్రైస్తువులకు, పేదలకు ఉత్తమ సేవలను అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అత్యున్నత క్రైస్తవ ప్రముఖుడు ఏమినెంట్ క్రిస్టియన్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు బోధనలు అనుసరించి క్రైస్తవుల సేవా కార్యక్రమాలు చేపడుతారని, అలాంటి సేవలు దేవుడికి ప్రీతిపాత్రమని వివరించారు. చర్చిగాన బృందం ఆలపించిన క్రిస్మస్ భక్తి గీతాలు అలరించాయి. ఈ వేడుకల్లో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, పాస్టర్ ప్రసన్న, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, చర్చి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ బేతేల్ ప్రార్థన మందిరంలో..

సైదాబాద్, మార్చి 29 : గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని పలు చర్చిల్లో శుక్రవారం వేడుకలను జరుపుకున్నారు. సైదాబాద్ బేతేల్ ప్రార్థన మందిరంలో ఏసు క్రీస్తు మహాత్యాగానికి గుర్తుగా క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు క్రీస్తు మహాత్యాగాన్ని గుర్తు చేసుకుంటూ శాంతిదూతగా ఈ భూమిపై అవతరించిన దయామయుడన్నారు. ఏసు క్రీస్తు శిలువనెక్కిన రోజును పురస్కరించుకుని, సమస్త క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు బోధనలను గుర్తు చేశారు. సైదాబాద్, అక్బర్‌బాగ్, ఐఎస్ సదన్ డివిజన్లలోని పలు చర్చిల్లో నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ కాలనీ బేతేల్ ప్రార్థన మందిరం అధ్యక్షుడు డాక్టర్ పద్మారావు, సురేశ్, విద్యాధర్‌రావు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడ్‌ఫ్రైడే

గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్‌లోని ఓ చర్చిలో జరిగిన కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

–ఎల్బీనగర్ , మార్చి 29

రంగస్థల కళాకారులను గౌరవించుకోవాలి

గోపాల కృష్ణను సన్మానిస్తున్న జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

వనస్థలిపురం, మార్చి 29: రంగస్థల కళాకారులను గౌరవించుకోవాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార అన్నారు. వనస్థలిపురంలో శక్రవారం రంగస్థల నటుడు, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ మల్లాది గోపాల కృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగస్థలం మన ప్రాచీన కళ అన్నారు. దానిని పరిరక్షించుకుని భవిష్యత్ తరాలకు అందజేయాలన్నారు. కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు కృష్ణాదిశేషు, ఆకృతి సుధాకర్, చేపూరి శంకర్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

4న సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న డిఫెన్స్ కాలనీవాసులు

హయత్‌నగర్, మార్చి 29 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని ఏప్రిల్ 4న నిర్వహించనున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు కాలనీవాసులు, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అందజేసిన వారిలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శు లు, కాలనీ కమిటీ సభ్యులు ఉన్నా రు.

మహేశ్వరంలో కాంగ్రెస్.. మూడు ముక్కలు

- నిలువునా చీలిన పాత, కొత్త నేతలు
- లోపించిన సమన్వయం
- గేట్లు తెరిచి దొంగలను చేర్చుకుంటున్నారని పాత తరం నేతల బహిరంగ వ్యాఖ్యలు

బడంగ్‌పేట, మార్చి29: మహేశ్వరం నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలైనది. కొత్త పాత తేడాలతో ఎవరి వర్గం వారిదే అయింది. నాయకుల మధ్యన సమన్వయం లేకుండా పోయింది. గ్రూప్ రాజకీయాలతో కార్యకర్తలు విసిగి పోతున్నారు. మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలు కిచ్చిన గారి లక్ష్మారెడ్డికి అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మహేశ్వరం నియోజక వర్గానికి చెందిన వారే. మహేశ్వరం నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి ఈ ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఒకరంటే ఒకరికి పొసుకడం లేదు. దీంతో ఎవరి దారి వారిదే అయింది. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డికి సమాచారం ఉండటం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ అనితా రెడ్డి వారిదో వర్గం అయింది. మూడు వర్గాలలో ఎవరు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన సమన్వయం లేకుండా జరుగుతుందని కిందస్థాయి కార్యకర్తలు ఆందోళనలో ఉన్నారు. గ్రూప్ రాజకీయాలతో కార్యకర్తలు విసిగి వేసారి పోతున్నారని ఆ పార్టీ నాయకులు చెప్తున్నారు.

ఎవరి దారి వారిదే..

మహేశ్వరం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలతో ఎవరి దారి వారిదే అయింది. మహేశ్వరం తుక్కుగూడ కేంద్రంగా కేఎల్ఆర్ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మీర్‌పేట కేంద్రంగా టీకేఆర్ కార్యక్రమాలు నడిపిస్తుంటే, జిల్లెలగూడ ను కేంద్రంగా చేసుకొని జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో కలిస్తే కనీసం జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు వినిస్తున్నాయి. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన టీకేఆర్ మరో వర్గానికి తెరలేపడంతో అంతా అయోమయంగా మారింది. సమన్వయం లేకుండా ఎవరికి వారు నిర్ణయాలు తీసుకుంటున్నారని జిల్లా అధ్యక్షుడు అధిష్టానం దృష్టికి తీసుకపోయినట్లు తెలిసింది.కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి గేట్లు తెరిస్తే తమకు అన్యాయం జరుగుతుందని కేఎల్ఆర్ బహిరంగ ప్రకటన చేశారు.

మాట్లాడుతున్న బేతనీయ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు

దిల్‌సుఖ్‌నగర్ బేతనీయ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన భక్తులు

భక్తులకు శాంతి సందేశాన్ని ఇస్తున్న పాస్టర్ ప్రభుచరణ్

రేపటితో ముగియనున్న గడువు

- రూ. 244 కోట్ల ఆస్తిపన్ను వసూలు
- 90 శాతం రాయితీని వినియోగించుకోవాలంటున్న అధికారులు

ఎల్బీనగర్ , మార్చి 29 : ఎల్బీనగర్ జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో ఆస్తిపన్ను వసూళ్లపై అధికారులు యుద్ధ ప్రాతిపదికన రోజువారీ టార్గెట్లతో ముందుకు సాగుతున్నారు. పాత బకాయిలపై వన్‌టైం సెటిల్‌మెంట్ కింద చెల్లిస్తే వడ్డీపై 90 శాతం రాయితీని కూడా జీహెచ్ ఎంసీ అధికారులు అందిస్తుండటంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. మరో రెండు రోజులే అవకాశం ఉండటంతో ఆస్తి పన్నులను చెల్లించి లాభం పొందాలని అధికారులు కోరుతున్నారు. ఎల్బీనగర్ జోన్ వ్యాప్తంగా కాప్రా, ఉప్పల్, హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లలో కలిపి టార్గెట్ రూ. 320. 94 కోట్లు ఉండగా ఇప్పటివరకు వరకు అధికారులు రూ. 244.59 కోట్లను వసూళ్లు చేశారు. ఇక మిగిలిన ఈ రెండు రోజుల్లో మార్చి 31 వరకు ఇంకా రూ. 76.35 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. గడువు రెండు రోజులే ఉండటంతో అధికారులు పన్ను వసూళ్లపై మరింత వేగం పెంచారు.

బకాయిలు చెల్లించాలి

ఎల్బీనగర్ జోన్ వ్యాప్తంగా ఆస్తిపన్ను బకాయిలను మార్చి 31వ తేదీలోపు చెల్లించాలి. ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ రాయితీ 90 శాతం అందిస్తున్నందున అందరూ ఈ రెండురోజుల్లో సద్వినియోగం చేసుకుని పన్ను బకాయిలను చెల్లించి జీహెచ్ఎంసీ అభివృద్ధికి సహకరించాలి.

– ముకుందరెడ్డి, జోనల్ కమిషనర్

సర్కిళ్ల వారీగా..

సర్కిళ్ల వారీగా తీసుకుంటే కాప్రా సర్కిల్‌లో టార్గెట్ రూ. 65.63 కోట్లు కాగా ఇప్పటివరకు రూ. 53.76 కోట్లు వసూళ్లు చేశారు. ఉప్పల్ సర్కిల్‌లో టార్గెట్ రూ. 43.10 కోట్లు ఉండగా ఇప్పటివరకు రూ. 33.59 కోట్లు, హయత్‌నగర్ సర్కిల్‌లో టార్గెట్ రూ. 74.01 కోట్లు కాగా ఇప్పటివరకు రూ. 65.18 కోట్లు వసూళ్లు చేశారు. ఎల్బీనగర్ సర్కిల్‌లో టార్గెట్ రూ. 62.56 కాగా ఇప్పటివరకు రూ. 43.27 కోట్లు, సరూర్‌నగర్ సర్కిల్‌లో టార్గెట్ రూ. 75.63 కోట్లు కాగా ఇప్పటివరకు రూ. 49.29కోట్లను వసూళ్లు చేశారు. ఇక రెండు రోజుల్లో కాప్రా సర్కిల్‌లో రూ. 11.87 కోట్లు, ఉప్పల్ సర్కిల్‌లో రూ. 9.51 కోట్లు, హయత్‌నగర్ సర్కిల్‌లో రూ. 8.83 కోట్లు, ఎల్బీనగర్ సర్కిల్‌లో రూ. 19.29 కోట్లు, సరూర్‌నగర్ సర్కిల్‌లో రూ. 26.34 కోట్ల బకాయిలు వసూళ్లు చేయాల్సి ఉంది ఈ వసూళ్లు చేస్తేనే వంద శాతం ఆస్తిపన్నుల వసూళ్ల